ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.16.02.25 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం నేటి నుంచి 28వ తేదీ వరకు ప్రభుత్వం మరో అకాశం కల్పించింది.
2. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సత్ఫలితాలను సాధింస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.
3. జేబీఎస్ నుంచి మేడ్చల్, శామీర్ పేట్ మెట్రో కారిడార్ల సర్వే పనులు శరవేగంగా జరుగుతున్నాయని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.
4. రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ కేసుల ఫిర్యాదులను స్వీకరించడానికి తెలంగాణ పశుసంవర్ధక శాఖ హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేసింది.

------------------------------

**CENSUS**

తెలంగాణలో ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని వారికి నేటి నుంచి 28వ తేదీ వరకు మరో అకాశం కల్పించారు. 040-21111111 నెంబర్ కు ఫోన్ చేస్తే అధికారులు ఇళ్లకు వచ్చి వివరాలు తీసుకుంటారని ప్రభుత్వం తెలిపింది. అలాగే ఎంపీడీవో, వార్డు కార్యాలయాల్లో కూడా వివరాలు నమోదు చేయవచ్చని

పేర్కొంది. వెబ్ సైట్ లో సర్వే ఫారం నింపడం ద్వారా కూడా సర్వేలో పాల్గొనే అకాశం కల్పించినట్లు ప్రభుత్వం తెలిపింది.

**DESK**

-------------------------

**KISHAN REDDY**

ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సత్ఫలితాలను సాధింస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఈ రోజు హన్మకొండలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ - ఉపాధ్యాయులు, పట్టభద్రులు, ఉద్యోగుల పక్షం నిలబడుతుందని హామీ ఇచ్చారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పై ప్రజలు అంసతృప్తి చేస్తే, కేవలం ఏడాది పాలన కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకపోవడం వల్లనే రైతులు, కూలీలు, యవకులు, ఉద్యోగస్తులు విసిగిపోయారని అన్నారు. శాసన మండలిలో బీజేపీ పాత్రపై ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పెద్ద ఎత్తున పార్టీ ఫిరాయింపులకు పాల్పడి శాసన మండలి ప్రాధాన్యతను తగ్గించివేశారని ఆరోపించారు.

**PTC-WGL**

-----------------------

**PCC**

స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మహేశ్వరం మండలంలోని గట్టిపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మూడు రోజుల శిక్షణ కార్యక్రామాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు.

**PTC-RR**

---------------------------

**KTR**

బెంగళూర్ ఈ నెల 27, 28న జరిగే ప్రఖ్యాత టెక్ ఇన్నోవేషన్ సమ్మిట 2025కు ముఖ్య అతిథిగా కీలక ఉపన్యాసం చేసేందుకు మాజీ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావుకు ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమాన్ని ఎంటర్ ప్రిన్యూర్ ఇండియా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం మొదటి రోజున కేటీఆర్ డ్రైవింగ్ డిజిటల్ ఇండియా-ఇన్నోవేషన్స్ అండ్ స్ట్రటజీస్ ఫర్ ఏ టెక్నాలాజికల్లి అడ్వాన్స్ డ్ ఫ్యూచర్ అనే అంశంపై కేటీఆర్ కీలక ఉపన్యాసం చేయనున్నరు.

**DESK**

-------------------------

**ACB**

ఏసీబీ పేరుతో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగుల నుంచి కొందరు డబ్బులు డిమాండ్ చేస్తున్న ఘటనలపై ఏసీబీ డైరెక్టర్ జనరల్ విజయ్ కుమార్ స్పందించారు. ఏసీబీ ముసుగులో ఎవరైన ఉద్యోగులను బెదిరింపులకు పాల్పిడి డబ్బులు డిమాండే చేస్తే వెంటనే  ఎసిబికి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

**DESK**

----------------------------

**RYTHU BHAROSA**

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నందుకు వనపర్తి జిల్లా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సేద్యానికి ఈ  పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని వారన్నారు. దీంతో పాటు పండించే ప్రతి పంటకు మద్దతు ధర కల్పించాలని, వ్యవసాయానికి అవసరమైన పనిముట్లను రాయిత ధఅతో అందించాలని వారు కోరుతున్నారు.

**----------బైట్------------**

**PTC**

-----------------------------------

**ARREST**

ఫాల్క్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా 850 కోట్ల పోంజీ పథకం అవకతవకలకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ - ఆర్థిక నేరాల నిరోధక విభాగం అరెస్టు చేసింది. అధిక రాబడుల హామీతో స్వల్పకాలిక డిపాజిట్లను ప్రజలను స్వీకరించి మోసం చేశారని ఆరోపించింది. దీనిపై

విచారిస్తున్న సైబరాబాద్ పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండమని సూచిస్తున్నారు. అధిక లాభాలను ఆశించి మోసపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. ఏదైన కంపెనీలో పెట్టుబడులు పెట్టే ముందు సెబీ, ఆర్బీఐ వంటి చట్ట బద్ధ సంస్థల నుంచి అనుమతి ఉందా లేదన్నది పరిశీలించుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**MSL**

---------------------------------

**METRO**

జేబీఎస్ నుంచి మేడ్చల్ వరకు 24 కిలోమీటర్లు, జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు 21 కిలో మీటర్ల మెట్రో రైల్ సమగ్ర ప్రాజెక్టు నివేదిక – డీపీఆర్ తయారు చేయడానికి మరికొన్ని సర్వేలు చేయాల్సి ఉందని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఈ కారిడార్లలోని పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. డీపీఆర్ తయారు చేయడానికి ట్రాఫిక్ సర్వే, నేల పరీక్ష, పర్యావరణ ప్రభావ నిర్ధారణ వంటి పరీక్ష నిర్వహించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. మేడ్చల్ రూట్లో 14 రకాల పరీక్షలు, శామీర్ పేట రూట్లో 11 పరీక్షలు పూర్తయినయని ఈ నెలాఖరు వరకు మిగతా పరీక్షలు పూర్తవుతాయని తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు- ఫ్యూచర్ సిటీ రూట్ సహా మూడు రూట్ల కొరకు డీపీఆర్ కు సంబంధించిన అన్ని అధ్యయనాలు పూర్తి చేసి, మార్చి చివరి నాటికి డీపీఆర్ లను ప్రభుత్వానికి అందిస్తామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

**DESK**

-------------------------------------

**BIRD FLU**

పొరుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో బర్డ్ ఫ్లూ కు సంబంధించిన కేసులను గమనిస్తే హెల్ప్ లైన్ నెంబర్ 91007 97300 కు ఫోన్ చేయాలని తెలంగాణ పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ గోపి విజ్ఞప్తి చేశారు. సమీపంలో కోళ్ళ ఫారమ్ లో కోళ్లు మృత్యువాత పడితే వాట్సప్ ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలను నిర్వహించిందని తేలిపారు.

**DESK**

---------------------------------------

**JATARA**

సూర్యాపేట జిల్లా చివ్వేంళ మండలం దురాజ్ పల్లిలోని ప్రసిద్ధ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర ఈ రాత్రి ప్రారంభమవుతుంది. భక్తులు బోనాలు, తాళమేళాలతో ఊరేగింపుగా గుట్టమీదికి వెళ్లడంతో ఈ జాతర ప్రారంభమవుతుంది. తొలి బోనాన్ని యాదవ కులస్తులు సమర్పిస్తారు. రెండేళ్లకొసారి ఐదు రోజుల పాటు జరిగే ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. భక్తుల సౌకర్యార్థం అధికారులు వాహనాల పార్కింగ్,చలివేంద్రాలు, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో ఈరోజు నుంచి 20 వ తేదీ వరకు జాతీయ రహదారి నెంబర్ 65పై ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను నార్కట్ పల్లి నుంచి నల్గొండ- మిర్యాలగూడ, హుజూర్ నగర్ మీదుగా విజయవాడ వైపు

మళ్లిస్తున్నారు.   విజయవాడ నుంచి హైదరాబాక్ వచ్చే వాహనాలను కోదాడ మీదుగా మళ్లిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ సుప్రీత్ సింగ్ తెలిపారు.

**PTC-SRPT**

------------------------------------------

**VEMULAVADA**

రాజన్న సిరిసిల్ల జిల్లా  వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 25 నుంచి 27 వరకు జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 11 డిపోల నుంచి 778 ప్రత్యేక బస్సులు నడిపించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు తెలిపారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని, అదనపు ఛార్జీలు ఉండవని తెలిపారు. 14 ఉచిత మినీ బస్సులను గుడి పార్కింగ్ నుంచి తిప్పాపూర్ బస్టాండు వరకు మూడు రోజుల పాటు నడిపిస్తున్నట్లు ఆయన చెప్పారు.

**PTC-RS**

**--------------------------------**

**URS**

హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో గల దర్గా పహాడి షరీఫ్ గా ఖ్యాతి గాంచిన హజ్రత్ బాబా షర్ఫ్ ఉద్దీన్ సుహ్రావర్థి 759వ ఉర్సు ఉత్సవాలు నిన్న ప్రారంభమయ్యాయి. హజ్రత్ బాబా షర్ఫ్ ఉద్దీన్

సుహ్రువర్ధి పవిత్ర సమాధిని దర్గాగా కొలుస్తారు. హిజ్రి క్యాలెండర్ షబాన్ నెల 16వ రోజున ప్రారంభమైన ఈ ఉర్సు ఉత్సవాలు వారం పాటు కొనసాగుతాయి.

**DESK**

-----------------------------------

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 16th FEBRUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**
**JNR:BSR PAGE NO. 01.**

**<u>U R S</u>:**

The 759th annual Urs celebrations at the Dargah of Hazrath Baba Sharfuddin Suhrwardi, popularly known as the Dargah Pahadi Shareef located near RGI Airport in Hyderabad commenced yesterday. The Dargah is the resting place of Hazrath Baba Sharfuddin Suhrwardi. The Urs celebrations began on the 16th Hijri calendar month of Shaban and will continue throughout next week and about two lakh people across Telangana along with neighbouring States of Andhra Pradesh, Maharashtra and Karnataka are expected to participate in the annual event. 07 DESK

**<u>TEMPERATURE</u>:**

For the first time in Hyderabad, temperatures are likely to touch 40 degrees in this February month. Normally the temperature in the city in February used to be in the range of 33-36 degrees. However, this year, it would touch 40 degrees in the current month. Last year, the highest maximum temperature recorded in the city in February was 35.2 degrees Celsius, according to State development planning society. 05 DESK

**<u>DIED</u>:**

Veteran actress and producer Chittajallu Krishnaveni, widely known as C. Krishnaveni, expired today in Hyderabad at the age of 100. Krishnaveni started her

career as a drama artist before entering the film industry. She made her debut as a child artist in the 1936 film Sati Anasuya. She later took over her husband's production company, Sobhanachala Studios in Chennai, where she introduced many legendary actors to the film industry. She played a major role in launching the careers of legendary actor Nandamuri Taraka Rama Rao (Sr. NTR) and versatile singer Ghantasala Balaramayya with Mana Desam, which was based on the Bengali novel Vipradas. Another renowned actor, Akkineni Nageswara Rao (ANR), was also introduced to her through Keelugurram. Some of her notable films as an actress include Malli Pelli (1939), Bhakta Prahlada (1942), Bhishma (1944), Brahma Ratham (1947) and Gollabhama (1947). 11

DESK

**NETANNA**:

As many as 3,176 applications have been received for the Netanna savings scheme in Pochampally limits of Yadadri Bhuvanagiri district, said Srinivasa Rao, ADO of the Handloom and Textiles Department and person-in-charge of the handloom co-operative society. He added that the deadline for receiving applications ended yesterday. 04 T & U:27

PTC-YDB



**RYTU BHAROSA**: ( SOUND BYTES)

The farmers of Wanaparthy district are happy that the Rythu Bharosa scheme being implemented by the State government has been very helpful for them. Speaking to AIR, they requested Government to announce minimum support for every crop they grow and provide agricultural equipment at subsidised rates.

**SB** 4

**J A T A R A**:

The famous Durajpalli Peddagattu Jathara has commenced in Suryapet district. Tonight devotees, dressed in traditional attire, will climb the hill with

‘Bonalu’ placed on their heads, accompanied by the sounds of drums and traditional instruments. The first Bonam will be offered by the elders of the Yadava community. Devotees from both Telugu States as well as neighbouring States are expected to attend the festival. In view of the large gathering, authorities have made extensive arrangements for parking, water supply, sanitation and security to ensure the convenience of the devotees. Suryapet District SP Sunpreet Singh has announced that vehicular diversions will be in effect on National Highway 65 from today until 20th due to the Peddagattu Jathara. Vehicles travelling from Hyderabad to Vijayawada will be diverted at Narketpalli through Nalgonda, Miryalaguda and Huzurnagar to reach Vijayawada. Similarly, vehicles travelling from Vijayawada to Hyderabad will be diverted at Kodad.

12 PTC-SRYPT

**VEMULAWADA**:

RTC Regional Manager Raju has announced that 778 special buses will be operated from 11 depots across the erstwhile Karimnagar district for the Maha Shivaratri Jathara which will take place from 25th to 27th of this month at the Sri Raja Rajeshwara Swamy Temple in Vemulawada, Rajanna Sircilla district. Additionally, 14 free mini-buses will run between the temple parking area and Thippapur bus stand for three days during the festival. 05 PTC-RS

**A C B**:

ACB Director General Vijay Kumar has responded to incidents of some individuals extorting money from government employees under the guise of ACB. He urged employees to report to the ACB if anyone threatens or demands money from them. 03

DESK

**T & U:51**

-

**KISHAN REDDY:**

Telangana BJP President and Union Minister G Kishan Reddy said that the BJP is set to achieve positive results in the upcoming MLC elections in the State scheduled for February 27. Addressing a press conference in Hanumakonda today, he criticised both the BRS and Congress for failing to deliver on their promises and pledged that the BJP would stand firmly with teachers, graduates, and employees. He stated that public dissatisfaction with the Congress government has been growing within just a year of its rule, just as it had against BRS over the past decade. Farmers, labourers, youth, and employees are reportedly frustrated due to the failure of Congress to implement its election guarantees effectively. Highlighting the BJP's role in the Legislative Council, he accused both BRS and Congress of undermining the council's significance by inducting members in mass defections. 11 PTC-WGL

**A R R E S T :**

The Economic Offences Wing (EOW) of Cyberabad has arrested two individuals in connection with a ₹850 crore Ponzi scheme involving the Falcon Invoice Discounting Platform. The accused allegedly deceived the public by persuading them to make short-term deposits with the promise of high returns. The accused launched a mobile application and website, falsely presenting Falcon Invoice Discounting Platform as a legitimate peer-to-peer invoice discounting service. They claimed to connect depositors with reputed companies such as Britannia, Amazon and Godrej, while in reality, they fabricated vendor profiles and fake deals to create an illusion of authenticity. Operating since 2021, the accused continuously recruited new depositors to pay returns to earlier investors, forming a classic Ponzi scheme. The funds collected were diverted into various shell

companies. By January 15, 2025, the scheme collapsed, promised returns were halted and the office was shut down, prompting depositors to file complaints with the police. Cyberabad Police urge the public to exercise caution before making deposits in schemes promising high returns. Investors are advised to verify the legitimacy of financial companies through regulatory bodies such as SEBI and RBI. 15 MSL

**T & U:77**

-



**K T R**:

Former IT and Industries Minister and BRS Working President KT Rama Rao (KTR) has been invited as the Chief Guest to deliver a keynote address at the prestigious Tech & Innovation Summit (TIS) 2025, organized by Entrepreneur India. The summit is scheduled to take place on February 27-28 in Bengaluru. On the inaugural day, KTR will deliver a keynote address on "Driving Digital India: Innovations & Strategies for a Technologically Advanced Future." 06 DESK

**BIRD FLU**:

In light of the spread of bird flu in neighbouring States, Telangana's Animal Husbandry Department Director, Dr. Gopi announced that the department has made the helpline number 9100797300 available to receive complaints related to bird flu cases in the State. He urged the public to report any incidents of poultry deaths in villages or poultry farms via Whats App. He also mentioned that extensive awareness programs have already been initiated to educate the public on this issue. 06 DESK

**CENSUS**:

The Telangana government has provided another opportunity for those who did not participate in the recently conducted caste census survey. From today until the 28th, citizens can call 040-21111111 and officials will visit their homes to collect the necessary details. The government also stated that people can register their details at MPDO and ward offices. Additionally an option to participate in the survey by filling out the form on the official website has also been made available.

06 DESK

**M E T R O**:

The metro rail survey and other investigation works required for preparation of DPRs (Detailed Project Reports) for JBS to Medchal (24 km) and JBS to Shamirpet (21 km) corridors were progressing at a fast pace, said Metro Rail Managing Director, NVS Reddy. Three major studies were essential for the DPR preparation – traffic surveys, soil testing (geotechnical investigation) and Environmental Impact Assessment (EIA) Reddy said today. Of these, 14 tests in the Medchal route and 11 in the Shamirpet route have been completed and rest would conclude by the month-end. All studies would be completed and the DPRs for these three metro routes, including the Shamshabad Airport-Future City route would be submitted to the State government by the end of March, NVS Reddy added. 10 T&U:105 MSL



**W A T E R**:

The Hyderabad Metropolitan Water Supply and Sewerage Board (HMWSSB) announced there would be no drinking water supply in several areas of Hyderabad for 24 hours tomorrow. The water supply will be interrupted from 6 am tomorrow to 6 am on February 18. The restrictions have been imposed since the water board is installing 900 mm dia valves (BF & NRV) in the 3000 mm dia MS pumping main at Kondapaka pumping station in Godavari Drinking Water Supply Phase-1, which supplies drinking water to the Hyderabad metropolis.

07 112 DESK

**P C C :**

PCC President Mahesh Kumar Goud today called upon Youth Congress leaders and workers to prepare for the local body elections. He inaugurated a three-day training program for Youth Congress leaders in Gattupalli village of Maheshwaram Mandal. He urged the Youth Congress leaders and workers to widely propagate the developmental and welfare programs undertaken by the Congress government among the people. 05

PTC-RR

**H E A D  L I N E S**

-

01.The Telangana government has provided another opportunity for those who did not participate in the recently conducted caste census survey from today.

02.Telangana BJP President and Union Minister G Kishan Reddy said that the BJP is set to achieve positive results in the upcoming MLC elections in the State scheduled for February 27.

03.The metro rail survey and other investigation works required for preparation of DPRs (Detailed Project Reports) for JBS to Medchal and JBS to Shamirpet corridors were progressing at a fast pace.

04.Telangana's Animal Husbandry Department set up a help line number to receive complaints related to bird flu cases in the State.

**O R D E R**

-

**CENSUS → KISHAN REDDY → P C C →**
**K T R → A C B → RYTU BHAROSA ( SB-T)→**
**ARREST (URDU) → U R S (URDU) → /////BREAK//// →**
**METRO → BIRD FLU → JATARA →**
**VEMULAWADA____→ NETANNA →**
**WATER →**
**TEMPERATURE→ DIED →**
**AND OTHER ITEMS ( IF ANY) →**